# Visit of H.E. Mr. DemekeMekonnen, Deputy Prime Minister and Foreign Minister of Ethiopia to India (February 17-19, 2021)

February 19, 2021

---

## ఇథియోపియా ఉప ప్రధాన మంత్రి మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ డెమెకె మెకోనెన్ భారత్ పర్యటన (ఫిబ్రవరి 17-19, 2021)

ఫిబ్రవరి 19, 2021

1. ఫెడరల్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇథియోపియా ఉప ప్రధాన మంత్రి (డీపీఎం) మరియు విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ డెమెకె మెకోనెన్, అత్యున్నత స్థాయి ప్రతినిధి బృందంతో 2021 ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటించారు. 2020 నవంబర్‌లో విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది ఆయనకు తొలి ఆసియా పర్యటన.

2. విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్, ఉప ప్రధాన మంత్రితో 19 ఫిబ్రవరి 2021న విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈఏఎం మధ్యాహ్న విందులో డీపీఎంకు ఆతిథ్యం కూడా ఇచ్చారు.

3. న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన ఛాన్సెరీ భవనం అలాగే ఇథియోపియా రాయబార కార్యాలయానికి చెందిన దౌత్య నివాసాన్ని 18 ఫిబ్రవరి 2021న ఇరువురు మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన వారిని ఉద్దేశించి విదేశీ వ్యవహారాల మంత్రి ప్రసంగించారు. భారత్-ఇథియోపియాల మధ్యనున్న చరిత్రాత్మక సంబంధాలు అలాగే గడిచిన కొన్నేళ్లలో అత్యున్నత స్థాయి పర్యటనల ద్వారా ఇవి జోరందుకున్న తీరును ఆయన పేర్కొన్నారు. వృద్ధి చెందుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి ఒప్పందాలు అలాగే పెరుగుతున్న ప్రజా సంబంధాల గురించి కూడా ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. భారత్-ఇథియోపియా సంబంధాల ప్రాధాన్యతను డీపీఎం మెకోనెన్ ఉద్ఘాటించారు.

4. ఇథియోపియా రాయబార కార్యాలయం భాగస్వామ్యంతో అసోచామ్ భారత్-ఇథియోపియా బిజినెస్ ఫోరమ్‌ను 17 ఫిబ్రవరి 2021న నిర్వహించింది. ఇందులో భారతీయ ఇన్వెస్టర్లకు ఇథియోపియాలో

పెట్టుబడి అవకాశాల గురించి ఇథియోపియా పక్షం వివరించింది. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ ఈ ఫోరమ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో, అందుబాటులో ఉన్న వాణిజ్యం మరియు పెట్టుబడి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వ్యాపార వర్గాలను ఆహ్వానించారు అలాగే ఇథియోపియాలో భారతీయ విద్యావేత్తలు పోషిస్తున్న పాత్ర పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. డీపీఎం మెకోనెన్ తన ప్రసంగంలో, ఇథియోపియాలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడానికి ఇథియోపియా ప్రభుత్వం కొత్తగా తగిన చర్యలు చేపడుతోందని ఆహూతులకు తెలియజేశారు.

5. ఈ పర్యటన సందర్భంగా, దౌత్య పాస్‌పోర్ట్‌లు ఉన్న వారికి పరస్పరం వీసా మినహాయింపు ఇచ్చేలా ఒక ఒప్పందంపై ఇరు పక్షాలు సంతకాలు చేశాయి. అలాగే, భారత్‌కు చెందిన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ – సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మరియు ఇథియోపియాకు చెందిన ఓలో యూనివర్సిటీల మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై కూడా సంతకాలు జరిగాయి.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 19, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.